RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
# ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

హైదరాబాద్ | సంపుటి : 1 | సంచిక : 319 | శుక్రవారం | 24 - 05 - 2024 | పేజీలు : 4 | వెల : 5.00

## కేటీఆర్ ఫ్రస్టేషన్ లో వున్నారు



4

## పెరగనున్న టోల్ చార్జీలు

హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై మళ్లీ టోల్ చార్జీలు పెరగనున్నాయి. ఏటా ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి పెరిగే టోల్ చార్జీలు పార్లమెంట్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో పెంపు వాయిదా పడింది. పెరిగిన టోల్ చార్జీలు జూన్ ఒకటో తేదీ అర్ధరాత్రి నుంచి అమల్లోకి రానున్నాయి. హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిని బిఓటి పద్ధతిలో విస్తరణ పనులకు అయిన వ్యయాన్ని రాబట్టుకు



2

## బీఆర్ఎస్ నేత దారుణహత్య



వనపర్తి జిల్లా, ప్రభాత సూర్యుడు : : తెలంగాణ రాష్ట్రంలో వనపర్తి జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గం చిన్నంబావి మండలం లక్ష్మీ పల్లిలో బిఆర్ఎస్ నాయకుడు శ్రీధర్ రెడ్డి దారుణ హత్యకు గురయ్యారు. గత రాత్రి లక్ష్మీ పల్లిలో శ్రీధర్ రెడ్డిని దారుణంగా గొడ్డలితో నరికి హతమార్చారు. అయితే రాజకీయ విద్వేషాల కారణంగా హత్య జరిగిందని బిఆర్ఎస్ నేతలు విరుచుకుపడుతున్నారు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలు చేస్తుందని ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ హత్యా రాజకీయాలు మొదలు పెట్టింది గతంలో ఎన్నడూ లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ హత్య రాజకీయాలకు తెర తీసిందని ఆరోపిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలు చేస్తుందని మండిపడింది. గతంలో

2

## రాజధాని విశాఖ... అమరావతా..?




విజయవాడ, ప్రభాత సూర్యుడు : రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ దేశంలో ఉండి పోవాల్సిన దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది. రాష్ట్ర విభజన జరిగిదశాబ్ద కాలం అవుతోంది. అందరి ఆమోదయోగ్యంతో టిడిపి ప్రభుత్వం అమరావతిని రాజధానిగా ఎంపిక చేసింది. 33 వేల ఎకరాలను రైతుల నుంచి సేకరించింది. నిర్మాణాలను సైతం ప్రారంభించింది. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత సీన్ మారింది. విశాఖను పాలనా రాజధానిగా ప్రకటించింది. అయితే గత నాలుగు సంవత్సరాలుగా వివాదాలు, కోర్టు కేసులతో విశాఖ రాజధాని అంశం సతమతమవుతోంది. చివరకు విశాఖ పాలన రాజధాని నిర్ణయాన్ని కోర్టులో వైసిపి ప్రభుత్వం ఉపసంహరించుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. అటు అమరావతి రాజధానిని కొనసాగించలేదు. విశాఖను పాలనా రాజధానిగా చేయనూ లేదు.దీంతో రాజధాని లేని రాష్ట్రం గా ఏపీ నవ్వుల పాలయ్యిందిఅయితే విభజన చట్టం ప్రకారం ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉంది. పదేళ్లపా టు అగ్రిమెంట్ సైతం ఉంది. ఈ పదేళ్లలో రాజధానిని అభివృద్ధి చేసుకో

2

## ముంచుకొస్తున్న కొత్త వేరియంట్

- సింగపూర్‌ను కోవిడ్ కొత్త వేరియంట్ కుదిపేస్తోంది
- భారీగా నమోదవుతున్న కేపీ1, కేపీ2 వేరియంట్ కేసులు
- గడిచిన 20 రోజుల్లో ఆదేశంలో 34 వేల కేసులు
- భారత్‌తో కూడా నమోదవుతున్న కొత్త వేరియంట్ కేసులు
- అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్న వైద్య ఆరోగ్య శాఖ





హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : కోవిడ్ ముప్పు మళ్లీ ముంచుకొస్తోందా.. మరోసారి వైరస్ పంజా విసరబోతోందా అంటే అవుననే అంటున్నారు వైద్య నిపుణులు. ఇప్పటికే సింగపూర్‌ను కోవిడ్ కొత్త వేరియంట్ కుదిపేస్తోంది. కేపీ1, కేపీ2 వేరియంట్ కేసులు భారీగా నమోదవుతున్నాయి. కొత్త వేరియంట్ వ్యాప్తి అధికంగా ఉన్నట్లు అక్కడి వైద్యులు పేర్కొంటున్నారు. గడిచిన 20 రోజుల్లో ఆదేశంలో 34 వేల కేసులు నమోదయ్యాయని అధికార వర్గాలు వెల్లడించాయి.సింగపూర్‌లో నమోదవుతున్న కేసులన్నీ జేఎన్1 సంబ్ వేరియంట్లే అని వైద్యులు చెబుతున్నారు. కంగారు చెందాల్సిన అవసరం లేదని పేర్కొంటున్నారు. వైరస్‌లో మ్యుటేషన్ల కారణంగా వైరస్ వ్యాపిస్తోందని తెలిపారు. భారత్‌తో కూడా కొత్త వేరియంట్ కేసులు నమోదవుతున్నాయి. ఇప్పటి వరకు కేపీ2 వేరియంట్ కేసులు 290, కేపీ1 కేసులు 34 నమోదైనట్లు కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. ఇండియన్ సార్స్ కోవ్2 జీనోమిక్స్ కన్సార్షియం సభ్యులు ఎప్పటికప్పుడు కోవిడ్ వేరియంట్లపై పరిశోధన చేస్తున్నట్లు పేర్కొన్నారు. కేపీ1 కేసులు ఎక్కువగా పశ్చిమ బెంగాల్‌లో 23 నమోదయ్యాయని పేర్కొన్నారు. ఇక కేపీ2 కేసులు ఎక్కువగా మహారాష్ట్ర(148) నమోదైనట్లు వెల్లడించారు.ఇదిలా ఉంటే కోవిడ్ కొత్త వేరియంట్లు సింగపూర్‌లో విజృంభిస్తున్నాయి. మే 5 నుంచి 11 మధ్య కేవలం వారం వ్యవధిలో 25,900 కేసులు నమోదు కావడం వైరస్ తీవ్రతకు అద్దం పడుతోంది. భారత్‌లో ఇలాంటి పరిస్థితి ఉండదని వైద్య ఆరోగ్య శాఖ చెబుతోంది. అయినా అప్రమత్తంగా ఉండాలని సూచిస్తోంది


## స్వయం సహాయక సంఘాలకు స్కూళ్ల బాధ్యత



హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతను స్వయం సహాయక సంఘాలకు అప్పగించింది. పాఠశాల స్థాయిలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు వేయాలని అందులో ఇందు కోసం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ

2


## ప్రభాకరరావుకు బ్లూ కార్నర్ నోటీసులు



హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు చోటుచేసుకుంది. మాజీ చీఫ్ ప్రభాకర్ అరెస్టుకు రంగం సిద్ధమయింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్

2

## మహానగరంలో కల్తీ ఫుడ్



3

హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : హైదరాబాద్ మహానగరంలో ఫుడ్ కల్తీ విచ్చలవిడిగా జరుగుతోంది. చిన్న చిన్న హోటళ్లు, రోడ్డు పక్కన విక్రయించే తినుబండారాలు, పానీయాల్లోనే కాకుండా నగరంలోని కొన్ని పేరుమోసిన రెస్టారెంట్లలో కూడా ఫుడ్ కల్తీ జరుగుతోంది. జంటనగరాల్లో నాసిరకం ఆహార పదార్థాలపై జీహెచ్ఎంసీ పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com



# పెరగనున్న టోల్ చార్జీలు

మొదటిపేజీ తరువాయి

నేందుకు జిఎంఆర్ సంస్థ సిద్ధమైంది. జాతీయ రహదారిపై ఉమ్మడి నల్లగొండ జిల్లాలో చౌటుప్పల్ మండలం పంతంగి, కేతేపల్లి మండలం కొర్లపహాడ్, ఏపీలోని కృష్ణా జిల్లా చిల్లకల్లు వద్ద ఒకొక్కటి చొప్పున మూడు టోల్‌ప్లాజాలను జీఎమ్మార్ సంస్థ ఏర్పాటు చేసింది. వీటి ద్వారా 2012 నుంచి టోల్‌ఫీజు వసూళ్లను కాంట్రాక్టు సంస్థ ప్రారంభించింది.నేషనల్ హైవే అథారిటీ నిబంధనల మేరకు ప్రతిఏటా ఏప్రిల్ ఒకటో తేదీన టోల్‌ఫీజు ధరలను పెంచుకునే వెసులుబాటు జీఎమ్మార్ సంస్థకు ఎన్‌హెచ్ఏఐ కల్పించింది. అయితే ఈసారి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో టోల్ చార్జీల పెంపును ఎన్నికల సంఘం వాయిదా వేయాలని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియాను ఆదేశించింది. దేశవ్యాప్తంగా ఏడు విడతల్లో ఎన్నికలు జరుగుతుండగా.. చివరి విడత జూన్ 1న ముగియనుంది. ఆ రోజు అర్ధరాత్రి నుంచి పెరిగిన టోల్ ధరలు అమల్లోకి వస్తాయి.రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉన్న



హైదరాబాద్-విజయవాడ (65), హైదరాబాద్-వరంగల్ (163) జాతీయ రహదారులపై వాహనాల రాకపోకలు అధికంగా ఉంటాయి. విజయవాడ -జాతీయ రహదారిపై చౌటుప్పల్ మండలం పంతంగి, కేతేపల్లి మండలం కొర్లపహాడ్, ఏపీలోని చిల్లకల్లు(నందిగామ), వరంగల్ హైవేపై బీబీనగర్ మండలం గూడురు టోల్‌ప్లాజాలు ఉన్నాయి. రోజుకు పంతంగి టోల్‌ప్లాజా మీదుగా సుమారు 30 వేలకు పైగా, గూడురు టోల్‌ప్లాజా వద్ద 27వేల వాహనాలకు పైగా రాకపోకలు సాగిస్తుంటాయి. తాజాగా యాదాద్రి జిల్లా పంతంగి టోల్ ప్లాజా వద్ద పెరిగిన టోల్ చార్జీలు ఇలా ఉన్నాయి. కార్లు, జీపులు, వ్యాన్‌లకు రెండు వైపు ప్రయాణానికి రూ.5, చిన్న లారీ 10 టైర్స్ పై10 రూపాయలు పెరిగాయి. వాణిజ్య, భారీ గూడ్స్ లారీలకు రూ.15 రూపాయలు పెరిగింది. మొత్తం ఐదు శాతం మేర టోల్ చార్జీలు పెంచినట్టు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు తెలిపారు

# స్వయం సహాయక సంఘాలకు స్కూళ్ల బాధ్యత

మొదటిపేజీ తరువాయి

పాఠశాల కమిటీలే అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక మౌలిక సదుపాయాలకు సంబంధించిన పనులను అమలు చేయడం, పర్యవేక్షించడం, బలోపేతం చేయడం వంటి పనులు చూసుకుంటాయి. పాఠశాల నిర్వహణ, విద్యార్థులకు పాఠశాలల యూనిఫామ్‌లు, మధ్యాహ్న భోజనం వంటివి అందించడంతో పాటు అన్ని ప్రభుత్వ పారిశుద్ధ్య పనులను అమ్మ ఆదర్శ కమిటీలే తీసుకుంటాయి. బాలికల మరుగుదొడ్ల నిర్మాణం, తాగునీటి సౌకర్యాలు కల్పించడం, చిన్న, పెద్ద మరమ్మతు పనులను చేపట్టడం, ఇప్పటికే ఉన్న, పనిచేయని టాయిలెట్ల పునరుద్ధరణ, నిర్వహణ, తరగతి గదుల విద్యుద్దీకరణ, స్కూలు ఆవరణలో పరిశుభ్రతగా ఉండేలా చూడడం, విద్యుత్ బిల్లులను తగ్గించేందుకు సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు, స్కూలు భవనం మొత్తం నిర్వహణ, విద్యార్థులకు యూనిఫారాలు కుట్టించడం వంటి బాధ్యతలను కూడా ఈ కమిటీలకే అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించారు. అమ్మ ఆదర్శ పాటశాల కమిటీలు ప్రతి స్కూలు స్థాయిలో మహిళ స్వయం సహాయక బృందాల నుంచి ఎంపిక చేస్తారు. గ్రామ సంస్థ లేదా ఏరియా స్థాయి సమాఖ్య ప్రెసిడెంట్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు. అమ్మ




ఆదర్శ పాఠశాల కమిటీలకు స్కూలు హెడ్ మాస్టర్ మెంబర్ కన్వీనర్‌గా ఉంటారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టే అన్ని కార్యక్రమాలను సమన్వయం చేసుకుంటారు. ఇలా చేయడం వల్ల వారికి ప్రభుత్వం కొంత మొత్తం చెల్లిస్తుంది.అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాలలపై నిరంతర పర్యవేక్షణ ఉండడంతో పాటు మహిళలకు ఆర్థికంగా చేయూతను అందించినట్టు అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. స్కూళ్లలో మౌలిక సదుపాయాల ఏర్పాటుపై రేవంత్ రెడ్డి సీరియస్ గా ఉన్నారు. ఇతర రాష్ట్రాల్లోని సర్కారు బడుల్లో అమలు చేస్తున్న మౌలిక సదుపాయాలను పరిశీలించి రాష్ట్రంలో అమలు చేయాలని అధికారులను ఇప్పటికే ఆదేశించారు. అవసరం అయితే కార్పొరేట్ సంస్థల నంచి సీఎస్ఆర్ ఫండ్స్ కోసం ప్రయత్నం చేయాలని, సౌకర్యాల మెరుగుపరిచేందుకు ఎన్నారైల సహకారం తీసుకోవాలని అధికారులను ఇప్పటికే ఆదేశించారు.

# ప్రభాకరరావుకు బ్లూ కార్నర్ నోటీసులు

మొదటిపేజీ తరువాయి

కోసం పోలీసులు బ్లూ కార్నర్ నోటీసులు జారీ చేశారు. తెలంగాణ అఎఆ ద్వారా బ్లూ కార్నర్ నోటీసులు ఇష్యూ అయ్యాయి.నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి పారిపోయిన సందర్భంలో అతడికి సంబంధించిన సమాచారం. అతడు ఏ ప్రదేశంలో ఉన్నాడనే వివరాలను తెలుసుకోవడానికి విచారణలో భాగంగా బ్లూ కార్నర్ నోటీసులు జారీ చేస్తారు. ఈ నేపథ్యంలోనే ఇంటర్ నేషనల్ ఎయిర్ పోర్టులను అలెర్ట్ చేస్తారు. దీని ద్వారా అతడు ఏ ఎయిర్ పోర్టుకు వచ్చిన అదుపులోకి తీసుకునే అవకాశం ఉంటుంది.ఈ బ్లూ కార్నర్ నోటీసు నుంచి వచ్చే సమాచారం ఆధారంగా..తర్వాత రెడ్ కార్నర్ నోటీసు జారీ అవుతుంది. రెడ్ కార్నర్ నోటీసు సీబీఐ లేదా ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ ద్వారా జారీ చేస్తారు. అమెరికాకు సంబంధించిన ఇంటర్ పోల్ ద్వారా పోలీసులకు సమాచారం అందించి ఆ వ్యక్తిని నేరుగా ఎయిర్ పోర్టు నుంచి ఇండియాకు తీసుకు రావడానికి రెడ్ కార్నర్ నోటీసు ఉపయోగపడుతుంది. మొదటి దశగా మాజీ చీఫ్ ప్రభాకర్ కోసం బ్లూ కార్నర్ నోటీసు జారీ అయింది. బ్లూ కార్నర్ నోటీసులతో ఆయన అరెస్ట్ కు రంగం సిద్ధమయింది.జూన్ 2 తర్వాత ఇండియాకు వస్తానని మాజీ చీఫ్ ప్రభాకర్ పోలీసులకు తెలిపినా పోలీసులు ఆయనను విశ్వసించడం లేదు. కేవలం ప్రభుత్వం మారిపోతే ఫోన్ ట్యాపింగ్ కేసు బయట పడుతుందనే ఉద్దేశంతోనే అమెరికా వెళ్లిపోయారని పోలీసులు చెబుతున్నారు. వారు హైదరాబాద్ కు వస్తేనే కీలక విషయాలు బయటపడతాయపని పోలీసులు భావిస్తున్నారు. అందులో భాగంగానే బ్లూ కార్నర్ నోటీసులు జారీ చేశారు.తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావును ప్రధాన నిందితుడిగా పోలీసులు తేల్చేశారు. అందులో భాగంగానే ప్రభాకర్ రావులను ప్రధాన నిందితుడిగా చేర్చుతూ కోర్టులో మెమో కూడా దాఖలు చేశారు. ప్రభాకర్ రావుతో పాటు ప్రయివేటు వ్యక్తిని కూడా నిందితుడిగా చేర్చారు. ప్రభాకర్ కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం జరిగిందని పోలీసులు నిర్ధారించారు.ఎస్ఐబీలోని హార్డ్ డిస్క్ ధ్వంసంలో ప్రధాన సూత్రదారి ప్రభాకర్ రావు అని, అతడి ఆదేశాలతోనే హార్ట్ డిస్క్ ప్రణీత్ రావు ధ్వంసం చేసినట్లు విచారణలో బయటపడింది. ఫోన్ ట్యాపింగ్ కేసు తర్వాత ప్రభాకర్ రావు అమెరికా వెళ్లి పోయాడు. దీంతో పోలీసులు ప్రభాకర్ రావు కోసం లుక్ అవుట్ నోటీసు జారీ చేసిన విషయం తెలిసిందే .

# బీఆర్ఎస్ నేత దారుణహత్య

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో ఎన్నడూ లేని విధంగా, బీఆర్ఎస్ పార్టీని రాజకీయంగా ఎదుర్కోలేక హత్యా రాజకీయాలు కాంగ్రెస్ పార్టీ మొదలు పెట్టిందని ఆరోపించింది. బీఆర్ఎస్ వనపర్తి జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం చిన్నంబావి మండలం లక్ష్మీపల్లిలో బీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్‌రెడ్డి దారుణహత్య ఘటన కాంగ్రెస్ ప్రేరేపిత హత్యా అని పేర్కొంది. బీఆర్ఎస్ నాయకులపై.. కాంగ్రెస్ నాయకులు వరుసగా అరాచకాలు, దాడులు చేస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆరోపి ంచింది. కబడ్దార్ మంత్రి జూపల్లి కృష్ణారావు.. ఈ హత్యా రాజకీయాలు ఆపకపోతే ప్రజలే నీకు సరైన గుణపాఠం చెబుతారు అని సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. బీఆర్ఎస్ నేత హత్యపై భగ్గుమన్న హరీష్ రావు బీఆర్ఎస్ నాయకుడి హత్య ఘటనపై స్పందించిన మాజీ మంత్రి హరీష్ రావు కొల్లాపూర్ నియోజకవర్గం చిన్నంబావి మండలం లక్ష్మీపల్లిలో బిఆర్ఎస్ మండల నాయకులు శ్రీధర్ రెడ్డి దారుణ హత్యకు గురికావడం దారుణం అని అభిప్రా యపడ్డారు. మృతుని కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 5నెలల్లో ఒక్క కొల్లాపూర్ నియోజకవర్గంలోనే ఇద్దరు బిఆర్ఎస్ నాయకులు హత్యకు గురికావడం, పలుచోట్ల నేతలు, కార్యకర్తలపై దాడులు జరగటం దురదృష్ట కరమ న్నారు. రాజకీయ ప్రేరేపిత హత్య పై విచారణకు హరీష్ డిమాండ్ ప్రజాస్వామ్యంలో హత్యారాజకీయాలకు తావులేదని స్పష్టం చేశారు. ప్రశ్నించే గొంతుకలను బెదిరింపులతో కాంగ్రెస్ ప్రభుత్వం భయపెట్టలేదు అని తేల్చి చెప్పారు. బిఆర్ఎస్ కార్యకర్తలు మనో ధైర్యాన్ని కోల్పోవద్దన్నారు. పార్టీ అన్ని వేళలా అండగా ఉంటుందని, రాజకీయ ప్రేరేపిత హత్య పై తక్షణం విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామని హరీష్ రావు తెలిపారు.

# రాజధాని విశాఖ... అమరావతా..?



మొదటిపేజీ తరువాయి

వాలన్నది విభజన చట్టంలో పొందుపరిచిన అంశం. కానీ గత ఐదు సంవత్సరాలుగా అమరావతి రాజధాని అభివృద్ధి నిలిచిపోయింది. విశాఖ రాజధాని కి అడుగులు పడలేదు. విభజన చట్టం ప్రకారం జూన్ 2 తో ఉమ్మడి రాజధాని గడువు ముగియనుంది. అటు తరువాత హైదరాబాద్ పై ఏపీకి ఎటువంటి హక్కు ఉండదు. అయితే ఈ సంక్లిష్ట సమయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయం కీలకంగా మారనుంది. ఒకవేళ అమరావతి రాజధానిని కేంద్రం గెజిట్ లో పేర్కొంటే మాత్రం.. అమరావతి శాశ్వత రాజధాని. ఒకవేళ వైసీపీ అధికారంలోకి వచ్చి విశాఖ రాజధానిగా మార్చాల్సి ఉంటే.. పార్లమెంట్ ఆమోదం తప్పనిసరి. అందుకే ఇప్పుడు కేంద్రం నిర్ణయం కీలకం. కానీ కేంద్రం నిర్ణయం తీసుకుంటుందా? లేదా? అన్నది చూడాలి. ఒక రెండు నెలలు ఆగి.. కొత్త ప్రభుత్వం కొలువుదీరాక ఏపీ పై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఏపీలో పార్టీల గెలుపోటములపైనే రాజధాని నిర్ణయం ఉంటుందని చెబుతున్నారు.

# సీతారామ ప్రాజెక్టు కాలువ పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల

ఖమ్మం, ప్రభాత సూర్యుడు : ఖమ్మం జిల్లా ఏన్కూర్ మండల కేంద్రంలో సీతారామ ప్రాజెక్ట్ కాలువ పనులను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పరిశీలించారు. సీతారామ ప్రాజెక్ట్ కింద పొలాలను కోల్పోతున్న రైతులకు మార్కెట్ రేటు కు అనుగుణంగా నష్టపరిహారం ఇవ్వాలని రైతులు మంత్రి తుమ్మలకి వినతి పత్రం ఇచ్చారు. ఆశించిన నష్టపరిహారం ఇవ్వని ఎడల మా భూములను ఇవ్వమని రైతులు తేల్చి చెప్పారు.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# నెత్తురోడిన రోడ్లు




హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : తెలుగు రాష్ట్రాల్లో 24 గంటల వ్యవధిలో నాలుగు ఘోర రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఈ దుర్ఘటనల్లో ఐదుగురు మృతి చెందారు. పదుల సంఖ్యలో ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. డ్రైవర్ నిర్లక్ష్యం ఇద్దరు చిన్నారుల ప్రాణాలు తీసింది. మరో 20 మందికి గాయాలు అయ్యాయి. హైదరాబాద్ నుంచి ఆదోని వెళు న్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్ కర్నూలుకు సమీపంలో బోల్తాపడింది. కోడూమురు వద్ద అదుపుతప్పి ప్రమాదం జరిగింది. బస్ నిండా ప్రయాణికులు ఉన్నారు. ఈ దుర్ఘటనలో ఇద్దరు చిన్నారులు చనిపోయారు. మరో 20మంది ప్రయాణికులు గాయపడ్డారు. వాళ్లను సమీపంలోని ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. తెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కూడా ఓ ట్రావెల్స్ బస్ బోల్తాపడింది. ఈ ప్రమాదంలో 15 మంది గాయపడ్డారు. ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వారి పరిస్థితి విషమంగా ఉంది. ప్రమాద సమయంలో బస్‌లో 40 మంది ప్రయాణికులు ఉన్నారు. నిర్మల్ జిల్లాలోని సారంగ్‌పూర్ వద్ద ప్రమాదం జరిగింది. బుధవారం రాత్రి నెల్లూరు జరిగిన రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మృతి చెందాడు. పది మంది గాయపడ్డారు. విజయవాడ నుంచి చెన్నై వెళ్తున్న బస్ నెల్లూరు జిల్లాలో ప్రమాదానికి గురైంది. దగదర్తిలోని సున్నపుబట్టీ వద్ద జాతీయ రహదారిపై ఉన్న కంటైనర్‌ను బస్ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందగా... గాయపడ్డా పది మంది ప్రయాణికులను స్థానిక ఆసుపత్రికి తరలించారు. విశాఖలోని ఎన్ఏడి ఫ్లై ఓవర్‌పై ఓ లారీ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో వేకువజామున జరగడంతో పెను ముప్పు తప్పింది. ఆ టైంలో రోడ్డుపై ఎవరూ లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అయితే లారీలో ఉన్న డ్రైవర్, క్లీనర్ చిన్న గాయాలతో బయటపడ్డారు. ఒడిశా నుంచి గాజువాక ఆటోనగర్‌లో పేపర్ లోడింగ్ కోసం వెళ్తున్నప్పుడు ప్రమాదం జరిగింది. వెంటనే స్పందించిన పోలీసులు ట్రాఫిక్‌కి ఎటువంటి అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు.

# మద్యం మత్తులో ఈతకు వెళ్లి...



హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : ముందు రెచ్చగొట్టారు. తర్వాత ప్రాణాలు మీదకు వచ్చేసరికి రక్షించండీ భయ్యా అంటూ ప్రాధేయపడ్డారు. అయినా ప్రయోజనం లేకుండా పోయింది. స్నేహితుడు విగతజీవిగా నదిలో తేలాడు. హైదరాబాద్ పాతబస్తీ చంద్రాయణ గుట్ట బండ్లగూడ ప్రాంతానికి చెందిన స్నేహితులు విహారయాత్రకు వెళ్లారు. కర్నాట లోని కమలాపూర్ చెడుగుప్ప ప్రాంతంలో టూర్‌కు వెళ్లిన వీళ్లు ఫుల్‌గా మద్యం తాగారు. తర్వాత కొందరు స్నేహితులు నదిలో ఈతకు దిగారు. ఇంకో స్నేహి తుడు షాజీద్ మాత్రం మద్యం మత్తులో తూగుతూ రోడ్డపై నిల్చున్నాడు. షాజీద్‌ను ఇంకో ఫ్రెండ్ రెచ్చగొట్టాడు. ఈతకు వెళ్లాలని అంటూ పదే పదే అన్నాడు. అప్పటికే మద్యం తాగి ఒంటిపై స్పృహలేకుండా ఉన్నాడు షాజీద్. స్నేహితుడు చెబుతున్న మాటలకు మరింత భావోద్వేగానికి గురై నదిలో దూకేశాడు. అంతే నదిలో మునుగుతూ తేలుతున్న షాజీద్ పరిస్థితి తెలుసుకో లేకపోయిన ఒడ్డున్న మరో స్నేహితుడు మరింతగా రెచ్చగొట్టాడు. ఈదాలి అంటూ పక్కనే ఫ్రెండ్ వద్దకు వెళ్లాలని అన్నాడు. ఆ ప్రయత్నంలోనే అందరూ చూస్తుండగానే నదిలో మునిగి పోయాడు. ప్రమాదాన్ని గుర్తించిన స్నేహితుడు అప్పుడు మేల్కొని షాజీద్‌ను రక్షించాలంటూ వేడుకోవడం మొదలు పెట్టాడు. ఆ దారిలో వెళ్తున్న వారిని బతిమలాడి లోతుగా వెళ్లి వెతకాలని ప్రాధేయపడ్డాడు. కానీ అప్పటికే షాజీద్‌ను మృత్యువు కబలించేసింది.విహార యాత్రకు వెళ్లిన నలుగురు స్నేహితులు ముగ్గురుగా తిరిగి వచ్చారు. దీంతో ఆ ఫ్యామిలీ తీవ్ర విషాదంలో నిండిపోయింది.

# మహానగరంలో కల్తీ ఫుడ్


మొదటిపేజీ తరువాయి

ఉందని చాలా మంది అంటున్నారు. కల్తీ నూనెలు, మసాలా దినుసులు వాడడం వల్ల అనేక ప్రాణాంతక వ్యాధులు సోకుతాయని నిపుణులు చెబుతున్నారు. హైదరాబాద్ లో ప్రతేడాది ఫుడ్ బిజినెస్ పెద్ద మొత్తంలో జరుగు తుంది. జంట నగరాల్లో ఎక్కడ చూసిన హోటళు ్ల, రెస్టారెంట్లు భారీగా కనిపిస్తుంటాయి. వీకెండ్స్ వస్తే చాలు చాలామంది కుటుంబంతో కలిసి రెస్టారెంట్లకు వెళ్లాల్సిందే అన్నట్లు ప్రవర్తిస్తుంటారు. పెద్ద పెద్ద రెస్టారెంట్లు, హోటళ్లు ఆహార ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తాయన్న భావన అందరిలో ఉంటుంది. కానీ చాలాచోట్ల అలాంటి పరిస్థితులు ఉండవన్న సత్యం వారికి తెలీదు. అధికారులు అలాంటి రెస్టారెంట్లపై ఆకస్మికంగా చేస్తున్న తనిఖీల్లో వారి డొల్లతనం బయటపడుతున్న ఘటనలు ఇటీవల వెలుగు చూస్తున్నాయి. రీసెంట్ గా హైదరాబాద్ లోని లక్డీకాపుల్ పరిధిలోని పలు హోటళ్లలో ఫుడ్ సెఫ్టీ కమిషనర్ టాస్క్ ఫోర్స్ బృందాలు సోదాలు నిర్వహించాయి. ఇందులో షాకింగ్ నిజాలు వెలుగులోకి వచ్చాయి. పాడైపోయిన ఆహార పదార్థాలు వాడడంతో పాటు ఫుడ్ సేఫ్టీ రూల్స్ కూడా సరిగా పాటించడం లేదు. ఈ జాబితాలో కొన్ని ప్రముఖ రెస్టారెంట్స్ పేర్లను కూడా ఫుడ్ సెఫ్టీ కమిషనర్ టాస్క్ ఫోర్స్ బృందాలు విడుదల చేశాయి. వాటిలో ప్రముఖంగా క్రీమ్ స్టోన్ , న్యాచురల్స్ ఐస్ క్రీమ్, హోటల్, 36 డౌన్ టౌన్ బ్రూ పబ్ , మాకౌ కిచెన్ అండ్ బార్, ఎయిర్ లైవ్, టాకో బెల్, అహా దక్షిణ్, సిజ్లిలింగ్ జో, ఖాన్ సాబ్, హోటల్ సుఖ్ సాగర్ , జంబో కింగ్ బర్గర్స్, రత్నదీప్ స్టోర్, కృతుంగ, రెస్ట్ ఓ బార్ ఉన్నాయి. లక్డీకాపుల్ లోని 'రాయలసీమ రుచులు'(హోటల్ లో అధికారులు తనిఖీలు చేపట్టి పెద్ద ఎత్తున పాడైపోయిన ఆహారపదా ర్థాలను గుర్తించారు. ఇదే ప్రాంతంలో ఉన్న షా గౌస్( లో కూడా అధికారులు సోదాలు నిర్వహించారు. ఇక్కడ ఆహార పదార్థాల నిల్వ నిర్వహణ పద్ధతులు ఆహారపదార్థాలను విశ్లేషించేందుకు ల్యాబ్ కు పంపినట్లు అధికారులు ప్రకటించారు. ఖైరతా బాద్ లోని కామత్ హోటల్ లో దాదాపు రూ.25వేల విలువైన మ్యాను ఫ్యాక్చరింగ్ డేట్ లేని నూడిల్స్ తో పాటు టీ పొడి) ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు . హోటళ్లు, రెస్టారెంట్లకు వెళ్లే ప్రజలు అక్కడ దొరికే ఆహారాల పట్ల కాస్త జాగ్రత్తగా ఉండాలని పలువురు అధికారులు సూచిస్తున్నారు. ఏదైనా అనుమానం వస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన వసతులు కల్పించాలి - జిల్లా కలెక్టర్ శశాంక్

– రైతుల నుండి ధాన్యం తీసుకున్న వెంటనే టోకెన్‌లు అందజేయాలి – అధికారులు ప్రతి రోజు ట్రాక్ షీట్ పరిశీలించాలి



అబ్దుల్లాపూర్మెట్ – ప్రభాత సూర్యుడు : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన వసతులను తప్పక కల్పించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ అధికారులకు ఆదేశించారు. గురువారం అబ్దుల్లాపూర్మెట్ మండలం, బాచారం గ్రామంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ శశాంక్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలలో ఏర్పాటుచేసిన సదుపాయాలను పరిశీలించారు. పాడి కేంద్రాలలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యానికి తరుగు ఏమైనా తీస్తున్నారా అని రైతులను ప్రశ్నించగా, అలాంటిదేమీ లేదని సమాధానం ఇచ్చారు. కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారులకు తెలియజేయాలన్నారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే తూకం జరిపించాలని అధికారులకు సూచించారు. సేకరించిన ధాన్యాన్ని వెంటనే లారీలలో లోడ్ చేయించి, రైతుల నుండి ధాన్యం తీసుకున్న వెంటనే టోకెన్ లు అందించాలన్నారు. కేంద్రాల వద్ద సరిపడా సంఖ్యలో హమాలీలు సేవలందించేలా ఏర్పాట్లు ఉండాలని, రైస్ మిల్లుల వద్ద కూడా ధాన్యం లోడ్ లతో కూడిన లారీలు నిలిచి ఉండకుండా ఎప్పటికప్పుడు ధాన్యం నిల్వలను దిగుమతి చేసుకునేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలన్నారు. ధాన్యం తరలింపులో జాప్యానికి తావులేకుండా చూడాలని, ధాన్యం నిల్వలు తరలించేలా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో సరిపడా టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు, ప్యాడి క్లీనర్లు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అకాల వర్షాల కురుస్తున్నందున రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కాకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని, ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయిలో మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రైతులు తొందరపడి దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని అన్నారు. వర్షాల వల్ల ధాన్యం తడిచిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వాతావరణ పరిస్థితుల గురించి రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ ముందస్తుగానే వారిని అప్రమత్తం చేయాలని, తద్వారా ఆరబోసిన ధాన్యం తడవకుండా వారు జాగ్రత్తలు చేపట్టేందుకు వీలుంటుందని అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుత సీజన్ లో 33 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగినది, 17 కేంద్రాల ద్వారా వరి ధాన్యం సేకరణ జరుపుతున్నామని, ఎక్కడ కూడా తరుగు వంటివి లేకుండా గట్టి చర్యలు చేపట్టడం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. కేంద్రాలలో రైతులకు అవసరమైన అన్ని సదుపాయాలూ అందుబాటులో ఉంచామని, ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే రైతులు నేరుగా జిల్లా అధికారుల దృష్టికి తేవచ్చని, జిల్లా స్థాయిలో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయి సిబ్బంది మొదలుకుని అధికారుల వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. ఈ పరిశీలనలో డిసిఓ ధాత్రి దేవి, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి మనోహర్ కుమార్ రాథోడ్, సివిల్ సప్లైస్ డీ.ఎం విజయ లక్ష్మీ, అబ్దుల్లాపూర్మెట్ తహశీల్దార్ రవీంద్ర దత్తు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్స్ డ్రైవర్లపై దాడి..గాయాలు

రంగారెడ్డి, ప్రభాత సూర్యుడు : హైదరాబాద్ కామినేని చౌరస్తాలో దారుణం జరిగింది. అబులెన్స్ డ్రైవర్లపై కర్రలతో దాడి చేసారు. తమ వ్యాపారానికి అడ్డువస్తున్నారని న్యూ మల్టీ కార్ సిబ్బంది దౌర్జన్యం చేసారు. ప్రైవేట్ ఆస్పతులకు రోగులను షిఫ్ట్ చేసే అంబులెన్స్ లు, ట్రాఫిక్ కి ఇబ్బంది కాకుండా గత కొన్నిలుగా పార్కింగ్ చేస్తున్నారు.అక్కడ అంబులెన్స్ పార్క్ చేయొద్దు అంటూ డ్రైవర్లతో న్యూ మల్టీ కార్ ఓనర్ గొడవకు దిగాడు. అంబులెన్స్ డ్రైవర్లపై కర్రలతో దాడి చేయడంతో పలువురికి గాయాలు అయ్యాయి.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com



ఎడిటోరియల్ EDITORIAL

## సమస్యల పరిష్కారం ఎప్పుడు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం... ఏపీ, తెలంగాణగా విడిపోయి వచ్చే నెల రెండో తేదీకి పదేళ్లు అవుతుంది. కొత్తగా ఏర్పడిన రాష్ట్రంగా తెలంగాణ గుర్తింపు పొందింది. ఏపీ విభజిత భాగంగా మారింది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ ఇచ్చిన దేవత సోనియాగాంధీని ఆహ్వానించి సత్కరించాలని తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఏపీలో ఆపద్ధర్మ ప్రభుత్వం ఉంది కాబట్టి ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. అయితే మామూ లుగానే జూన్ 2ను ఏప ప్రభుత్వాలు రాష్ట్ర అవతరణ దినోత్సవంగా చేయడం లేదు. కాబట్టి ఏపీ వైపు నుంచి జూన్ 2వ తేదీకి ఎలాంటి ప్రాధాన్యత ఉండదు. తెలుగు రాష్ట్రాల విభజన జరిగి జూన్ 2వతేదీకి పదేళ్లు పూర్తవుతున్నా ఇప్పటికీ అనేక సమస్యలు పరిష్కారం కాలేదు. హైదరాబాద్‌తో సహా ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయి. రాష్ట్ర విభజన హామీలు కాగితాలకే పరిమితమయ్యాయి. ఆస్తుల విభజన, విద్యుత్ బిల్లుల బకాయిలు వంటి అనేక సమస్య లు ఇంకా పరిష్కారం కాలేదు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య తుది పరిష్కారం కోసం వేచి చూస్తున్న సమస్యల్లో ఉద్యోగుల బదిలీ అంశం ఇప్పటికీ తేలలేదు. ఏపీకి కేటాయించిన 144మంది తెలంగాణ ఉద్యోగులు ఇంకా అక్కడే పనిచేస్తున్నారు. వారు తమను తెలంగాణకు పంపాలని కోరుతున్నారు. అలాగే ప్రభుత్వ ఆధీనంలోని రోడ్డు రవాణా సంస్థ ఆస్తులపై రెండు రాష్ట్రాల మధ్య విభేదాలు ఒక కొలిక్కి రాలేదు. రాజధాని నగరమైన హైదరాబాద్‌లో ఉన్న ఆర్టీసీ ఆస్తుల్లో వాటా కావాలని ఏపీ కోరిందని, దానికి టీఎస్ఆర్టీసీ నిరాకరించింది. హైదరాబాద్ నగరంలోని ఆర్టీసీ ఆస్తులు తెలంగాణకు చెందినవేనని . తెలంగాణ గడ్డపై ఉన్న ఆస్తుల్లో ఏపీకి వాటా ఎలా ఇస్తారని తెలంగాణ ప్రభుత్వం ప్రశ్నిస్తోంది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 ప్రకారం హైదరాబాద్ రాజధాని నగరం పూర్తిగా తెలంగాణకు చెందుతుంది. కానీ పదేళ్ల పాటు ఉమ్మడిగా ఉంటుంది. పదేళ్ల తర్వాత పూర్తిగా తెలంగాణ రాజధాని. అధికారిక వర్గాల ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య చట్టంలోని షెడ్యూల్ 9, షెడ్యూల్ 10లో జాబితా చేసిన వివిధ సంస్థలు, కార్పొరేషన్ల విభజన, అనేక అంశాలపై ఇంకా ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఇంకా పూర్తి కాలేదు. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం 89 ప్రభుత్వ కంపెనీలు, కార్పొరేషన్లు తొమ్మిదో షెడ్యూ ల్‌లో జాబితా చేశారు. చట్టంలోని 10వ షెడ్యూల్‌లో ఏపీ స్టేట్ కో-ఆపరేటివ్ యూనియన్, ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ ట్రైనిం గ్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, ఏపీ ఫారెస్ట్ అకాడమీ, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ,ఆంధ్రప్రదేశ్ పోలీస్ అకాడమీ వంటి 107 శిక్షణా సంస్థలు ఉన్నాయి. రిటైర్డ్ బ్యూరోక్రాట్ షీలా భిడే నేతృత్వంలోని నిపుణుల కమిటీ షెడ్యూల్ 9,10 షెడ్యూల్ సంస్థల విభజనపై సిఫార్సులు చేసిన ప్పటికీ, ఈ అంశం అపరిష్కృ తంగానే ఉంది. విభజన తర్వాత విద్యుత్ సరఫరాకు సంబంధించి బకాయిల చెల్లింపు విషయంలో కూడా రెండు రాష్ట్రాల మధ్య చర్చలు ముందుకు సాగలేదు. 2014వ సంవత్సరం జూన్ 2వతేదీ నుంచి 10 సంవత్సరాల కాలానికి హైదరాబాద్ రెండు రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా చేశారు. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం హైదరాబాద్ ఈ ఏడాది జూన్ 2వతేదీ నుంచి తెలంగాణకు మాత్రమే రాజధా నిగా ఉంటుంది. రాష్ట్ర విభజన సమస్యలపై మే 15వతేదీన సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌కు పదేళ్లపాటు ఇచ్చిన హైదరాబాద్‌లోని లేక్‌వ్యూ ప్రభుత్వ అతిథి గృహం వంటి భవనాలను జూన్ 2వతేదీ తర్వాత స్వాధీనం చేసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఈ విషయంలో ఏపీ అభ్యంతరం చెప్పడానికి కూడా ఏమీ లేదు. ఈ ఏడాది మార్చి నెలలో కేంద్రం రెండు రాష్ట్రాలకు భూ కేటాయింపులు చేయడంతో ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్‌పై వివాదం సద్దుమణిగింది. విభజన చట్టం ఆధారంగా 58:42 ప్రకారం రెండు రాష్ట్రాలు భవన్ ఆస్తులు పంచుకున్నాయి. అశోకా రోడ్డుతో పాటు శ్రీమంత్ మాధవరావు సింధియా మార్గ్ లో కలిపి రెండు రాష్ట్రాలకు ఉమ్మడిగా 19. 733 ఎకరాల భూమి ఉంది. అశోకా రోడ్డులోని 8. 726 ఎకరాల్లో ఏపీ-తెలంగాణ భవన్ ఉంది. ఉమ్మడి భవన్ లో ఏపీ వాటా 4.3885 ఎకరాలు (విలువ రూ.1,703.6 కోట్లు), తెలంగాణ వాటా 4.3375 ఎకరాలు (రూ.1,694.4 కోట్లు)గా ఉంది. 0.511 ఎకరాల రోడ్డులో రెండు రాష్ట్రాలకు చెరో 0.2555 ఎకరాలు (రూ.160 కోట్లు) ఉంది. ప్రస్తుతం తెలంగాణ కింద ఉన్న గోదావరి బ్లాక్ 4.082 ఎకరాలు (రూ.1,614.40 కోట్లు), నర్సింగ్ హాస్టల్ 3. 367 ఎకరాలు (రూ.1,318 కోట్లు) ఉంది. ఏపీ కింద ఉన్న శబరి బ్లాక్ 4.133 ఎకరాలు (రూ.1,623.60 కోట్లు), పటౌడీ హౌస్ లోని 7.640 ఎకరాలు (రూ.2,394 కోట్లు) ఉంది. శ్రీమంత్ మాధవరావు సింధియా మార్గ్ లో 7.640 ఎకరాల విస్తీర్ణంలోని పటౌడీ హౌస్ వేరుగా ఉంది.తెలంగాణ ఆవిర్భవించి పదేళ్లు అవుతున్నందున తెలుగు రాష్ట్రాలు సామరస్య పూర్వకంగా చర్చించుకొని విభజన వివాదాలను పరిష్కరించుకోవాలన్న అభిప్రాయం వినిపిస్తోంది. కానీ రాజకీయ కారణాల వల్ల.. సమస్యలకు పరిష్కారం లభించడంలేదు. అసలు చర్చలే జరగడం లేదు. కేంద్రం పట్టించుకోవడం లేదు.

# కేటీఆర్ ఫ్రస్టేషన్ లో వున్నారు

హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాత బీఆర్ఎస్ బూస్తాపితం అవుతుంది. కవిత జైలు కు వెల్లిందని , తమ ప్రభుత్వం పోయిందనే ఫ్రస్టేషన్ లో కేటీఆర్ ఉన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పై కేటీఆర్ మాటలు అసహ్యం గా ఉన్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించినందుకు,30 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టినందుకా రేవంత్ రెడ్డి ని కేటీఆర్ తిడుతున్నాడా. దర్గం చెరువు పై కేబుల్ బ్రిడ్జి కట్టి అబివృద్ధి చేసామని చెప్తున్నారు. ఎయిర్పోట్ , పీవి ఎక్స్ ప్రెస్ వే లాంటివి కట్టిన మేమేమనాలి. ఐఎస్ లను అందరినీ అందరిని పక్కన పెట్టి నాలుగు ఐఎఎస్ లను కేటీఆర్ ఎంకరేజ్ చేసారు. ఉధ్యమకారుడు కేకే మహెందర్ రెడ్డి ని బీఆర్ఎస్ నుంచి వెల్లగొట్టిందే కేటీఆర్ అని అయన అన్నారు.

12 కుతగ్గకుండా మాకు ఎంపీ లు వస్తాయి. బీఆర్ఎస్ కు రెండు, మూడు చోట్ల డిపాజిట్ వస్తే ఎక్కువ. కేంద్రం ఇండియా కూటమి అధికారంలోకి రాబోతుంది. బీఆర్ఎస్ హాయాంలో మద్యం అమ్మకాలు పెరిగాయి తప్ప అభివృద్ధి జరగలేదు. వైన్ షాపుల పేరు మీద 2500 కోట్లు గత ప్రభుత్వం రాబట్టింది. టెడ్ కు 2 వేలు పెడితే మమ్మల్ని కేటీఆర్ విమర్శిస్తున్నాడు. పేదలకు సన్న బియ్యం





ఇవ్వాలని సన్నాలకు బోనస్ ఇస్తామని చెప్పాం. దోడ్డు వడ్ల కు ఇవ్వమని మేము ఎక్కడా చెప్పలేదని అన్నారు. వచ్చే నెల 6,7,8 నేను ,శ్రీధర్ బాబు విదేశీ పర్యటనకు వెల్తున్నాం..వివిధ కంపెనీల తో భేటి అవుతాం. కవిత చేసిన పనికి తెలంగాణ ప్రజలు తలెత్తుకోలేకపోతున్నారు..మేము ఇతర రాష్ట్రాలకు వెల్లలేకపోతున్నాం. ఎల్బీనగర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని 14 అంతస్థుల కు కుదిస్తాం. మల్లన్న మీద కేసులు ఉన్నారు అంటున్న కేటీఆర్.. కవిత కేసు గురించి ఎందుకు మాట్లాడడం లేదు. బీజేపీ ఫ్లోర్ లీడర్ అయి నెల రోజులు కానీ వ్యక్తి.. ఆర్టీఐ కింద 70 లెటర్ లు పెట్టాడు. సీనియర్ నేత రాజాసింగ్ కు కాదని ఎల్పీ పదవి తీసుకున్నాడు.. ఆయన పేరు చెప్పాలంటేనే నాకు ఇన్సల్ట్ గా ఉంది. సీఎం, ఉత్తమ్ కుమార్ రెడ్డి పై బీజేపీ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారు. ఎటువంటి పర్మిషన్ లేకుండానే బీఆర్ఎస్ ఆఫీసు లు కట్టారు. జూన్ 5 తర్వాత బీఆర్ఎస్ నేతలు అంతా కేఏ పాల్ లా తిరగాల్సిందే. వైఎస్సార్ తరహాలో రేవంత్ రెడ్డి కూడా ప్రజలకు అందుబాటులో ఉంటుంన్నారని అన్నారు.

# ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు పూర్తి

ఖమ్మం, ప్రభాత సూర్యుడు : లోక్ సభ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు చేసినట్లు ఖమ్మం లోక్ సభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు.లోక్ సభ ఓట్ల లెక్కింపు ను ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో చేపట్టనున్నట్లు ఆయన అన్నారు.లోక్ సభ నియోజకవర్గ పరిధిలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్ల 7, పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపుకు ఒకటి, మొత్తం 8 హాళ్లు ఏర్పాటుచేసినట్లు, ఒక్కో హాల్లో 14 టేబుళ్ల చొప్పున, ఒక్క ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ లో 355 పోలింగ్ కేంద్రాలు వున్నందున అక్కడ 18 టేబుళ్లు ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. పోటీచేసిన అభ్యర్థులు 117 మంది ఏజెంట్ల ను నియమించవచ్చని, ఏజెంట్ల వివరాలు ఫారం 18 లో సమర్పించాలని ఆయన అన్నారు. ఏజెంట్ల వివరాలు గురువారం సాయంత్రం లోగా సమర్పించాలన్నారు. జూన్ 4 న ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం అవుతుందని, ఉదయం 5 గంటలకు ఇవిఎం స్ట్రాంగ్ రూంలు రాజకీయ పార్టీల ప్రతినిధులు, పోటీ అభ్యర్థుల సమక్షంలో తెరవడం జరుగుతుందని ఆయన అన్నారు. పోటీ అభ్యర్థులు, చీఫ్ ఏజంట్లు సమయానికి కౌంటింగ్ కేంద్రానికి చేరాలన్నారు. కౌంటింగ్ ఏజెంట్లు ఉదయం 6.30 గంటలకల్లా కౌంటింగ్ కేంద్రానికి చేరాలన్నారు. ఏజెంట్లు పాసుల కొరకు 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు ఇవ్వాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్ల అనుమతి లేదని ఆయన అన్నారు. ఈ నెల 13న పోలింగ్ అనంతరం ఇవిఎం యంత్రాలను శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంకు తరలించి, 3 అంచెల పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు స్ట్రాంగ్ రూంలను సందర్శించవచ్చని ఆయన అన్నారు.

వరంగల్-ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ నెల 27 న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరగనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 83,879 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదైనట్లు, జిల్లా వ్యాప్తంగా 118 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేసినట్లు, పోలింగ్ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరగనున్నట్లు ఆయన అన్నారు. బ్యాలెట్ పేపర్ల ద్వారా పోలింగ్ జరుగుతుందని, పోలింగ్ కొరకు రిజర్వ్ తో సహా 129 బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. 15 సెక్టార్ లు ఏర్పాటుచేసి, తహశీల్దార్లను సెక్టార్ అధికారులుగా నియమించినట్లు ఆయన అన్నారు. ఈ నెల 26న ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఏర్పాటుచేయనున్నట్లు, పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులు నల్గొండ లోని స్ట్రాంగ్ రూంకు పంపనున్నట్లు, కౌంటింగ్ జూన్ 5 న నల్గొండలో జరగనున్నట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నిక బరిలో 52 మంది అభ్యర్థులు, నోటా తో కలుపుకుని 53 ఉన్నట్లు, ప్రాధాన్యత క్రమంగా తమ ఓటును వేయాల్సి ఉంటుందని, ఓటు వేయాల్సిన ప్రక్రియపై కలెక్టర్ అవగాహన కల్పించారు.

# పదిహేను రోజుల్లో ప్రాజెక్టు పనుల పూర్తికి కసరత్తు

పెద్దపల్లి, ప్రభాత సూర్యుడు : తెలంగాణ సర్కారు కాళేశ్వరం ప్రాజెక్టు పై భేటీ అనంతరం ఒక నిర్ణయానికి వచ్చింది. వర్షాకాలం ని దృష్టిలో పెట్టుకొని 15 రోజుల్లో పార్వతి బ్యారేజీ తాత్కాలిక పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించింది. పెద్దపల్లి జిల్లా మంథని మండలం పార్వతి బ్యారేజీలను సి డబ్ల్యూ పి ఆర్ ఎస్ పూణే నుండి వచ్చిన నిపుణుల బృందం పరిశీలిస్తోంది.ముగ్గురు టెక్నికల్ నిపుణులు బ్యారేజీలను పూర్తిస్థాయిలో పరిశీలిస్తున్నారు.బ్యారేజీ ల వద్ద (ఎన్డిటి) నాన్ డిస్ట్రక్టివ్ టెస్ట్, జియో ఫిజికల్ మరియు జియో టెక్నికల్ టెస్టులను నిర్వహించారు.భారీ వర్షాలకు వచ్చే ఫ్లాడ్ను తట్టుకునే విధంగా బ్యరేజీలోని సిమెంటు బ్లాకులు, బ్యారేజీ నిర్మాణాలు తట్టుకుంటాయా లేదా అనే కోణంలో క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ మూడు బ్యారేజీల పనులకు సంబంధించిన ఖర్చు నిర్మాణ సంస్థలే భరించనున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నారు. పార్వతి బ్యారేజ్ కింది భాగంలో 61వ గేటు వద్ద కుంగిపోయిన గార్డర్లను పరిశీలించారు. పార్వతి బ్యారేజ్ వద్ద 9 మీటర్ల ఎత్తులో నీటిని నిలువ చేయనున్నారు.ఈ జియో ట్యూబులు ఆల్ట్రా వయోలెట్ కిరణాలను తట్టుకునే విధంగా 30,40 సంవత్సరాల వరకు మన్నుతాయని అధికారులు చెబుతున్నారు. వాటిని ఈఎన్ సి (ఓ అండ్ ఎం) నాగేందర్రావు నేతృత్వంలో వాటిని పరిశీలించినట్టు అధికారులు చెప్తున్నారు. దీనికి సంబంధించి రెండు రోజుల్లో సంస్థ ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.ఈ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత మరో రెండు రోజుల్లో ఎన్ జి ఆర్ ఐ, సి ఎస్ ఎం ఆర్ ఎస్ నిపుణులు కూడా మేడిగడ్డ, అన్నారం, పార్వతి బ్యారేజ్ ని పరిశీలించనున్నారు. మొత్తానికైతే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని 15 రోజుల్లో పనులు పూర్తి చేయాలనే లక్ష్యంతో తెలంగాణ సర్కార్ కసరత్తు చేస్తుంది.

PRINTED, PUBLISHED & OWNED BY CHERUKU UPENDAR, PRINTED AT AKSHAYA PRINTERS, H.NO.7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR (V), ABDULLAPURMET (M), HAYATH NAGAR-501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EDITOR: CHERUKU UPENDAR, PUBLICATIONS AT HAMSA PUBLICATIONS, H.NO.7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR(V), ABDULLAPURMET (M), HAYATH NAGAR-501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EMAIL: PRABHATHASURYUDUEDITOR@GMAIL.COM, RNI: TELTEL12215